# సూర్య

నేటి దినపత్రిక

18వ వసంతంలోకి...

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 1 జనవరి 2025 పేజీలు 8

















# ఉద్యోగుల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత

ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు...

పోరాటబాట వదలను...

అపరిష్కృత సమస్యలకు త్వరలో పరిష్కారం చూపుతా...

ఏపీ ఎన్జీజీఓ సంఘం ప్రతిష్టను పెంచుతా...

ఈ పదవి బరువు కాదు బాధ్యత...

**వైభవంగా జరిగిన ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ పదవీ ప్రమాణ స్వీకారం**





**విజయవాడ మేజర్ న్యూస్ :** మూడున్నర దశాబ్దాల క్రితం ప్రభుత్వ ఉద్యోగం లోకి ప్రవేశించి మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే శ్వాసగా వివిధ పదవులు నిర్వహించి నేడు సంఘంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎన్జీజీఓ ప్రధాన కార్యదర్శిగా నన్ను ఆదరించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగ బాధ్యతలలో వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలోనూ వారి వెన్నంటే ఉంటానని ఏపీ ఎన్జీజీఓ నూతన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని జింఖానా గ్రౌండ్స్ లో మంగళవారం మధ్యాహ్నం అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో సంఘం నూతన కార్య దర్శిగా అధ్యక్షులు కే శివారెడ్డి వేలాది మంది ఉద్యోగుల జయజయ ధ్వానాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు ఈ పదవిని నిర్వహించిన చౌదరి పురుషోత్తమ నాయుడు పదవి విరమణ చేస్తున్న నేపథ్యంలో నూతన కార్యదర్శి ఎన్నిక కో ఆప్షన్ విధానంలో రాష్ట్ర కార్యవర్గం నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గాలు విద్యాసాగర్ ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానాలు రాష్ట్ర కార్యవర్గానికి పంపించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గం విద్యాసాగర్ ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఏపీ ఎన్జీవో సంఘంలో ఉద్యో గుల ఆదరాభిమానాలతో ఎన్నో పదవులు నిర్వహించానన్నారు. ఇప్పుడు చేపడు తున్న ఈ పదవి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తన కార్యాచరణ ఉంటుందన్నారు. తాను ఈ పదవిని బ రువుగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో బాధ్యతలను నిర్వర్తిస్తా నన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అంశాలలో అవసరమైతే ఆందోళన బాట పడతామన్నారు. తనకంటే ముందు ఈ పదవిని నిర్వర్తించిన నాయకుల పనితీరు గుర్తుపెట్టుకుని మరింత బాధ్యతతో ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. దేశంలోని ఉద్యోగ సంఘాలలో ఏపీ ఎన్జీజీఓ సంఘానికి ఉన్న పేరు ప్రతిష్టలను పెంచుతానన్నారు. ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వంతో చర్చించి సానుకూలమైన ఫలితాలను ఉద్యోగులకు అందిస్తానన్నారు. ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను వేరువేరుగా వర్గీకరించి ఆయా అంశాలలో వేగవంతమైన ఫలితాలను పొందేలా తన పనితీరు ఉంటుందన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పరుచూరి అశోక్ బాబు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, ఏపీ ఎన్జీవో సహాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డివి రమణ, ఖాళీ నిర్వాహక కార్యదర్శి జగదీశ్వరరావు, కోశాధికారి రంగారావు, ఆర్టీసీ ఎన్ఎంయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోరుకొండ సతీష్, ఎక్సైజ్ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు నరసింహులు, ఏఐటీయూసీ అధ్యక్షులు రవీంద్రనాథ్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు జానీ బాషా, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయుడు, ఎన్జిజిఓ సంఘం పూర్వ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, జి. నారాయణరావు, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమయాజులు, ఐటిఐ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేష్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు సాంబశివరావు, రాష్ట్రంలోని 13 జిల్లాల అధ్యక్షులు కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంగళరెడ్డి, ఏలూరు జిల్లా నుంచి శ్రీనివాసరావు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఒంగోలు జిల్లా అధ్యక్షులు శరత్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సాయి, విజయనగరం జిల్లా అధ్యక్షులు కిషోర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ మోహన్ తదితరులతోపాటు వివిధ జిల్లాల నాయకులు జేఏసీ నాయకులు తమ తమ కార్యవర్గాలతో సహా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన విద్యాసాగర్ ను విజయవాడ నగర శాఖ కార్యవర్గం మేళ తాళాలతో ప్రమాణ స్వీకార స్థలానికి భారీ ఊరేగింపుతో స్వాగతం పలికారు.







## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

**నందిగామ, మేజర్ న్యూస్ :** ఘనంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మంగళవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాడు చిన్నా రులు కేక్ కట్ చేసి పలు సాంస్కృతిక కార్యక్రమా లలో ఆడుతూ పాడుతూ గడిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు చింతపల్లి మురళి కృష్ణ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే ఒక్కటే మార్గం.. చదువు అని, చదువు ఒక్కటే మన కష్టాలు తీరు స్తాయి అని విద్యార్థులకు చెప్పారు. చక్కగా చదువు కుంటే మంచి భవిష్యత్తును మనం ఎంచుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, బాలాజీ, జానిమియా, సత్యనారాయణ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో ఒక్కరూ ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలి

**ప్రజలకు ఎంపి కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు**



**విజయవాడ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాల తో ఉండాలని, వారి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలంటే, ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు అందరికీ మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. యువతీ, యువకులు, మహిళలు, నిరుద్యోగులు జాతీయ గ్రామీణ స్వయం ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. నూతన ఆలోచనలకు, ఆత్మవిశ్వాసానికి ఈ కొత్త సంవత్సరం ఒక పునాది కావాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేయటంతో పాటు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. 2025 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సమృద్ధిగా సంపద, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## 1998 డీఎస్సీలో నష్టపోయిన వాళ్ళని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి




**విజయవాడ మేజర్ న్యూస్ :** 1998 డీఎస్సీలో నష్టపోయి 2023లో కూడా వైయస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఓపెన్ మెరిట్ లో ఉద్యోగాలు ఇవ్వ డం వల్ల మరోసారి నష్టపోయిని బీసీ, ఎస్సీ, వికలాంగులు, మహిళా అభ్య ర్థులకు న్యాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని అఖిల భారత ఓబీసీ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం జరి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 డీఎస్సీ లోనే ఓసీ వారికి మొదటగా 50 మార్కులు, బిసి వారికి 45 మార్కులు, ఎస్సీ వారికి 40 మార్కు ల ప్రకారం ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, కానీ ఆయా కేటగిరిలో తగి నంత మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించలేకపోవడం వల్ల ఓసి వారికి 45, బీసీ వారికి 40, ఎస్సీ వారికి 35 మార్కులుగా నిర్ధారించి ఇంట ర్వ్యూకు పిలిచారని చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము 2023 ఏప్రిల్ నెలలో ఓపెన్ మెరిట్ ప్రాతిపదికగా 1998 డిఎస్సీ వారికి ఎంటీఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల కర్నూలు, కడప, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, కృష్ణ, ప్రకాశం (8) జిల్లాల్లో ఉన్న బీసీ, ఎస్సీ, వికలాంగులు, మహిళా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. క్యారీ ఫార్వర్డ్ పోస్టులు అని కొన్ని జిల్లాలకే న్యాయం చేసి ఆనాడు ఉన్న పోస్టులను ప్రామాణికంగా తీసుకొని, కనీసం ఆయా కేటగిరీలో మెరిట్ ప్రాతిపదికన ఇవ్వకుండా, అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఓపెన్ మెరిట్‌లో ఇవ్వడం ద్వారా ఉద్యోగం అవసరం ఉన్నవారికి రాకుండపోయా యన్నారు. రిజర్వేషన్ కుటుంబాలకు అన్యాయం చేసి రోడ్డుమీద పడేశారన్నా రు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కారణంగా ఒరిజినల్ సర్టిపికెట్లు తాము అప్పటికే పని చేస్తున్న పాఠశాలల నుండి వెనక్కి తీసుకొని రావడం వల్ల అటు ప్రైవేటు ఉద్యోగములోనూ ఇటు ఎంటీఎస్ టీచర్ ఉద్యోగము రాకపోవడం చెడ్డ రేవడి లాగా తయారయ్యి ఎంతో దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 98 డీఎస్సీలో అర్హులైన అభ్యర్థులు ఎన్జీటి ఎంటిఎస్ లో ఉద్యోగం చేరడానికి ఇష్టం ఉన్నవారు తమ విల్లింగ్ ఇవ్వాలని ప్రభుత్వం ఆన్లైన్లో వెబ్సైట్ ఓపెన్ చేసిందని, ఇందులో 6,800 మంది అభ్యర్థులు విల్లింగ్ ఇచ్చారన్నారు. 6200 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకున్నారు. విల్లింగ్ మెమో నం బర్... జీవో నెంబర్ 27లో ఎలాంటి నిబంధనలు ఓపెన్ మెరిట్ ప్రకారం జా బ్ ఇస్తామని తెలపలేదని, కానీ అపాయింట్ మెమో లో మాత్రం కేవలం ఓపెన్ మెరిట్ ద్వారా సెలెక్ట్ చేశారన్నారు. కాబట్టి బీసీ, ఎస్సీ,మహిళా వికలాంగ అభ్యర్థులకు 8 జిల్లాల్లో పూర్తిగా అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల రెండు వేల మందికి ఉద్యోగాలు రాక వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని వివరించారు. సమావేశంలో 98 డిఎస్సి పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు జి రమణ, కోశాధికారి చిన్ని కృష్ణ, ఈసీ మెంబర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసాతో లబ్ధిదారుల కలల్లో ఎంతో ఆనందం

## ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టీఆర్ భరోసా పథకాన్ని అమలుచేస్తోందని.. క్షేత్రస్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణలో కొత్త సంవత్సరం నేపథ్యంలో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, చిట్టినగర్‌తో పాటు వివిధ కాలనీల్లో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలుచేస్తోందన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,30,619 పెన్షన్లకు రూ. 98.19 కోట్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఉదయం ఆరింటికే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎన్‌టీఆర్ భరోసా మొత్తాన్ని లబ్ధిదారుల చేతిలో పెడుతుంటే వారు ఎంతో ఆనందిస్తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమకు మ్యాప్ చేసిన లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ మొత్తం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు అధికార యంత్రాంగం కృషిచేస్తున్నట్లు వివరించారు. ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు.. ఇలా ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా చూసినట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వీఎంసీ అడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ అందించిన కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం అజిత్ సింగ్ నగర్, డాబా కొట్లు పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న



పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా



పెన్షన్ అందించాలని అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) వెంకటనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన టీపీవో వసీం బేగ్







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటల నుంచి 12వ డివిజన్ అయ్యప్ప నగర్ ప్రాంతంలో ప్రత్యేక అధికారి, టీపీవో వసీం బేగ్, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీవో వసీం బేగ్ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు పెన్షన్ ను తెల్లవారు జామునుంచే లబ్ధిదారులకు వారి వారి ఇంటి పంపిణీ చేశామన్నారు. పెన్షన్ తీసుకుంటున్నప్పుడు లబ్ధిదారుల కళ్లల్లో ఆనందంతో, వారి ఆశీర్వాదాలు, ఆ దేవుడే స్వయంగా ఆశీస్సులు ఇచ్చినట్లు అనిపించిందన్నారు. పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరపాలక సంస్థ అధికారులకు, సిబ్బంది బాధ్యతయుతంగా నెరవేస్తూ అందరి అభినందనలు అందిపుచ్చుకుంటున్నారన్నారు.

# ఉగాది పండుగ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం

## పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

## రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పింఛన్లు పెంచి ఇస్తున్నాం

## హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మరో హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని, తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా చంద్రన్న సర్కార్ అడుగులు వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.మంగళవారం నందిగామ పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం ఏడవ వార్డులో కూటమి నేతలు అధికారులతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సరళీకృతం చేసిందని తెలిపారు. 'ఆరేడు నెలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికాం అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు పింఛను ఇచ్చే విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. దీనిని స్పౌజ్ కేటగిరీగా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేస్తున్నాం అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నాం అని గుర్తు చేశారు. అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నాం అని, వారికి డిసెంబరు 31 ఈ రోజున రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామన్నారు.'మహిళలకు ఇచ్చిన హామీల్లో ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామని, ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయాలని సంక్రాంతి నుంచి మొదలు పెడతాం' అని సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ పింఛన్లు : మంత్రి కొల్లు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరం 31వ డివిజన్ శారదానగర్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. వీరవల్లి బసవ నాగేంద్రమ్మ, అనిశెట్టి శేషగిరిరావు, గంజల శశిరేఖకు వృద్ధాప్య పింఛన్లు, అదేవిధంగా డయాలసిస్ పేషెంట్ గంగపుత్రుని వినయ్ కుమార్‌కు నూతనంగా మంజూరైన రూ.10వేలు పింఛను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, డయాలసిస్ పేషంట్లకు రూ.10వేలు, కదలలేని పరిస్థితుల్లో ఉండి పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేల పింఛన్లను అందించి వారిని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం మొ త్తం మీద ప్రస్తుతం కొత్తగా 24 పింఛన్లు మంజూరు కాగా, వాటిలో పట్టణంలో 12, గ్రామాల్లో 12 పింఛన్లు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. 31వ డివిజన్ పార్టీ ఇన్చార్జి అనల నాగులు, 30వ డివిజన్ ఇంచార్జ్ పిప్పల్ల వెంకన్న, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు,మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు తలారి సోమశేఖర్, ఇలియాస్ పాషా, లంకేష్ శేషగిరిరావు, మాదివాడ రాము తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన బూరగడ్డ వేద వ్యాస్



**గూడూరు మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ అన్నారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో మంగళవారం అయన సతీమణి లక్ష్మీతో కలసి సామజిక పింఛన్‌లను పంపిణీ చేసారు అన్నమాట ప్రకారం పింఛన్ సొమ్మును పెంచి సకాలంలో ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు దక్కుతుందన్నారు. త్వరలోనే మహిళలకు ఉచితంగా ఆర్ టీ సి బస్సు ప్రయాణం పథకం అమలు చేయబోతున్నామని వ్యాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లవోలు గ్రామం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కూనపురెడ్డి పాండురంగరావు మల్లవోలు మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కూనపురెడ్డి పెద్దిరాజులు, ప్రత్తిపాటి రెడ్డియ్య, మెట్ల నాగార్జున,తుమ్మల హనుమంతరావు ముద్దినేని వెంకటేశ్వరరావు (కొండ), పడవల మోహన్ త్రినాధ్, తుమ్మల ప్రసన్న, మల్లవోలు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** మంగళవారం 18వ డివిజన్ రాణి గారి తోట లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ని టీడీపీ డివిజన్ అధ్యక్షులు వేముల దుర్గారావు ఉదయం నుండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేముల దుర్గారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని విపత్తులు వచ్చిన పెన్షన్‌లు మొదటి తారీఖున ఇస్తున్నారని, కొంతమంది వైసిపి ఫేక్ బ్యాచి, మీకు పెన్షన్ రావని దుష్ప్రచారం చేశారని వారికి చెప్పుతో కొట్టినట్లుగా రాష్ట్రం మొత్తం మొదటి తారీఖున పెన్షన్ పంపిణి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూతు కైనర్స్,తలపాటి ప్రసాద్, బలగాని శ్రీను, అంబటి కాశి, వేల్పుల విజయ్, దేవల శ్రీను, నాయకులు, పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి వెంకటరమణ,పత్తి రామారావు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మొవ్వ మండల ప్రజానీకానికి,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
డి.సుధారాణి
సి.డి.పి.వో.
ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు, మొవ్వ
మరియు సిబ్బంది


నూతన సంవత్సర, సంక్రాంతి
శుభాకాంక్షలు
సుఖవాసి శ్రీహరి గారు
2025
HAPPY NEW YEAR
తెలుగు యువత నాయకులు, మైలవరం నియోజవర్గం
మరియు నీటి సంఘం అధ్యక్షులు


నూతన సంవత్సర,
సంక్రాంతి
శుభాకాంక్షలు
తెలుపుతూ..
మీ.. పి.అనురాధ గారు
ఎంపీడీవో, మైలవరం నియోజకవర్గం


2025
నూతన సంవత్సర,
సంక్రాంతి
శుభాకాంక్షలు
బొర్రా కిరణ్
కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు
మరియు మైలవరం నియోజవర్గం ఇంచార్జ్


నూతన సంవత్సర,
సంక్రాంతి
శుభాకాంక్షలతో..
చారుగండ్ల ప్రసాద్ గారు
మైలవరం గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్


కోసూరు గ్రామ పంచాయితి
కోసూరు గ్రామ ప్రజానీకానికి,
ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, సిబ్బందికి
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు
పి.రమేష్
కోసూరు సర్పంచ్, మొవ్వ మండలం.
ఎం.ఎన్.ఎస్.మూర్తి
కార్యదర్శి


నిడుమోలు గ్రామ పంచాయితి
నిడుమోలు గ్రామ ప్రజానీకానికి,
ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, సిబ్బందికి
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు
కోమరిగిరి అంజలి
నిడుమోలు సర్పంచ్, మొవ్వ మండలం.
ఎం.ఎన్.ఎస్.మూర్తి
కార్యదర్శి


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
తెలుపుతూ..
బసవ లింగేశ్వర రావు
పంచాయతీ కార్యదర్శి,
పాలకవర్గ సభ్యులు
మండల అరుణ గారు
జి.కొండూరు గ్రామ సర్పంచ్


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
తెలుపుతూ..
పత్తిపాటి రవీంద్ర గారు
గడ్డమనుగు గ్రామ సర్పంచ్
పంచాయతీ కార్యదర్శి,
మరియు పాలకవర్గ సభ్యులు


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
తెలుపుతూ..
వంగూరి కెనడా
సీనియర్ నాయకులు
రామకృష్ణ గారు
పంచాయతీ కార్యదర్శి
వంగూరి కుమారి గారు
కుంటముక్కల గ్రామ సర్పంచ్
పాలక వర్గ సభ్యులు


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు తెలుపుతూ..
పోతురాజు నాగవీణగారు
ఆత్కూరు గ్రామ సర్పంచ్
పోతురాజు సురేష్ గారు
సీనియర్ నాయకులు
పంచాయతీ కార్యదర్శి,
మరియు పాలకవర్గ సభ్యులు


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో....
డాక్టర్ వాసు స్పెషాలిటీ హాస్పిటల్
గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, యాదవ భావి వద్ద, నందిగామ.


దీక్ష కాలేజ్ A/C
వరుణ్ బజాజ్ ఎదురుగా, రైతు పేట, నందిగామ.
DEEKSHA JUNIOR COLLEGE
నందిగామ ప్రాంత ప్రజలకు
2025 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
2025 శుభాకాంక్షలతో...
దీక్ష కాలేజి యాజమాన్యం


నందిగామ నియోజకవర్గ ప్రజలకు
క్రిస్టమస్, నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
BUDDI SURYAPRAKASH
#TEAM TANGIRALA SOWMYA

## కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా కోగంటే



**కంచికచర్ల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** నామినేటెడ్ పదవులలో ప్రధానమైన పదవి అయిన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి నూతన సంవత్సరంలో దాదాపుగా కోగంటి బాబుకు ఖరారు అయినట్లే ఊహగానాలు వినిపిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కి అండగా ఉండి ఎన్నో పోరాటాలు చేశారు.కోగంటి బాబు పార్టీకి ఎంతో కృషిచేసి ప్రతిపక్షంలో పార్టీ కార్యకర్తలకు కు అండదండగా నిలిచారు.పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చిన ప్రతిపక్షంలో కూడా ఆ సమస్యను పరిష్కరించిన ఘనత కోగంటిది.బాబు ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసి అరెస్టు అయ్యారు. పోలీసుల వేధింపుల సైతం లెక్కచేయక పార్టీ కి, కార్యకర్తలకు అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డు చైర్మన్ గా కోగంటి బాబుకు అవకాశం కల్పించడం సముచిత న్యాయం జరుగుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## జుజ్జూరు గ్రామ శివారు ప్రాంతంలో రోడ్డు ప్రమాదం



**వీరులపాడు, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** మండలంలోని జుజ్జూరు గ్రామ శివారు నారాయణ స్కూల్ వ్యాన్ ఎదురుగా వస్తున్న లారీని వేగంగా ఢీకొనడంతో సమాధానం జరిగింది.దీనితో అందులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా భయోందనలకు గురయ్యారు..విద్యార్థులు ఉన్నారు అన్న విషయాన్ని కూడా మరిచి వ్యాన్ డ్రైవర్ అంత వేగంగా నడపడం సరికాదని,విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు, అతివేగం సరికాదని స్థానికులు విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ యొక్క ప్రమాదంలో వ్యాను యొక్క ముందు భాగం నుజ్జునుజ్జు అయినది. ఈ యొక్క విషయమై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మంగళవారం, మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్ల మంజూరు, పంపిణీ ప్రక్రియ పూర్తిగా లబ్ధిదారుల సంతృప్త స్థాయిలో నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క పింఛన్ లబ్ధిని ఒకేసారి పెంచి హామీ ఇచ్చిన తేదీ నుంచే అమలు లోకి తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని వెంకట్రామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పూతబోయిన కరుణ కుమార్, చిట్టిప్రోలు ఉత్తేజ్, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యశాలలలో వసతులను పెంచండి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ వైద్యశాలలో మరిన్ని వసతులను పెంచమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ముత్యాలంపాడు, జింఖాన, హనుమాన్ పేటలో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ వారి వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవలం పర్యటించిన ప్రదేశాలలోనే కాకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వైద్యశాలలలో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించాలని వసతులు మరిన్ని పెంచమని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ







**పామర్రు డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీన అందవలసిన పింఛన్లు ఒకరోజు గానే ముందుగానే అందుకు పట్ల పింఛనుదారులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. ఒకరోజు ముందుగానే నూతన సంవత్సరం వచ్చిందంటూ ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు ప్రణాళికాబద్ధంగా ముందుచూపుతో పింఛన్లు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాలతో ప్రతి గ్రామంలోనూ స్థానిక పార్టీ నాయకులు ఉదయం నుండి ఈ పింఛన్ ల పంపిణీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా కృషి చేశారు. శాసనసభ్యులు కుమార్ రాజా పామర్రు లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పామర్రు శివారు చాట్లవానిపురంలో కలపాల బసవయ్య ఇటీవల మరణించగా ఆయన భార్య మరియమ్మకు నూతనంగా మంజూరైన వితంతు పింఛను ఎమ్మెల్యే కుమార్ రాజా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ బదిలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పింఛన్ అందుకుంటున్న వారి ముఖాలలో చూసిన ఆనందం తన జీవితంలో మరువలేనిదిన్నారు. తనను గెలిపించిన ప్రజల ముఖాల్లో ఇటువంటి ఆనందాన్ని నిత్యం చూడాలనే అభిలాషను ఆయన వ్యక్తం చేశారు. భర్త చనిపోయిన వెంటనే పింఛనుదారుని భార్యకు తదుపరి నెలలోనే పింఛన్ అందజేయడం పట్ల పలువురు గ్రామస్తులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు గుండు శ్రీనివాసరావు, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, మత్తే సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో అక్రమ మైనింగ్ ఉండదు.. సక్రమ మైనింగ్ మాత్రమే...

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్.




**గన్నవరం, డిసెంబరు 31, మేజర్ న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా అండగా ఉండాలని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం గన్నవరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గోడౌన్ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కృష్ణ జిల్లా ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలోని 154 మంది విభిన్న ప్రతిభావంతులకు హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ సహకారంతో సుమారు 27,14,840 రూపాయల విలువ చేసే ఉపకరణాలు అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నేతలు సహకరించాలన్నారు. తాను ఒక్కడినే కష్టపడితే సరిపోదని అందరూ సమిష్టిగా కష్టపడితే అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం సూపర్ సిక్స్ ప్రకటిస్తే తాను గన్నవరం నియోజకవర్గానికి కూడా సూపర్ సిక్స్ ప్రకటించారని గుర్తు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధితో పాటు, బ్రహ్మలింగం చెరువు రిజర్వాయర్, ఏలూరు కెనాల్ పై రామవరప్పాడు, ఎనికేపాడు వంతెన ల నిర్మాణం, పోలవరం కెనాల్ ను ఏలూరు కెనాల్ అనుసంధానం, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, 15 వేల మందికి ఇళ్ల పట్టాలు, 15 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి సూపర్ సిక్స్ ను ప్రకటించానని అందుకు అనుగుణంగా పనిచేస్తున్నాని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మల్లవల్లి పారిశ్రామికవాడను పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి కి శ్రీకారం చుట్టానని ఇందులో భాగంగా పలు పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తున్నారని చెప్పారు. గతంలో తాను నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని రానున్న కాలంలో మరిన్ని జాబ్ మేళ నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఐఐటి గచ్చిబౌలిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాని చెప్పారు. గన్నవరం విమానాశ్రయ మార్గంలో గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నాని అవి కూడా త్వరలోనే పూర్తవుతాయని వెల్లడించారు. గన్నవరంలో అక్రమ మైనింగ్ ఉండదని సక్రమ మైనింగ్ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఇందుకోసం సమగ్ర పాలసీ రూపొందించాలని సీఎం ను కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ జరిగిందనేది సుస్పష్టమని దీని పై విజిలెన్స్ విచారణ జరుగుతుందని వెల్లడించారు. మైనింగ్ కు పాల్పడిన వారు ఎంతటివారికైనా శిక్ష తప్పదని, చట్టం నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. బ్రహ్మలింగ చెరువు మట్టిని, పోలవరం కెనాల్ మట్టిని అమ్ముకున్నారని చెప్పారు.

# రాబోయే వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకూడదు



### పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాబోయే వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా,తాగునీటి పథకాల పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లో ఆర్డబ్ల్యూఎస్, గనులు, ఎపి విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థల ద్వారా పార్లమెంటు సభ్యుని నిధులు, సి ఎస్ ఆర్ నిధులు, డిస్టిక్ మినరల్ ఫండ్, నాబార్డ్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల పనులు, ఫిల్టర్ బెడ్ మరమత్తు పనులు వేగవంతం చేయాలని అన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన పనులు బాగా ఆలస్యం అవుతున్నాయని, పనుల పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు చేపట్టిన పనులు నాణ్యతతో త్వరగా పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు.బిల్లులు చెల్లించకపోతే గుత్తేదారులు పనులు ఎలా చేస్తారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. అప్పటివరకు పూర్తయిన పనుల యొక్క పార్ట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపుల కోసం అప్లోడ్ చేయాలని, పనులు చేసిన గుత్తేదారుల వెంటనే బిల్లులు చెల్లించాలని, చేసిన పనులకు త్వరగా బిల్లులు వస్తాయని గుత్తేదారులలో నమ్మకం కలిగించాలన్నారు. ఫిబ్రవరి ఆఖరు నాటికి చేపట్టిన పనులన్నీ పూర్తి కావాలన్నారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, ఏపీ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఈఈ రాయన్న, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు.

# పేదవాడికి అండగా ఉండే ప్రభుత్వం



## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**కృత్తివెన్ను డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదవారికి అండగా ఉండే విషయంలో ముందుంటారని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీతనపల్లి , కృత్తివెన్ను పంచాయతీలలో పాల్గొని వృద్ధులకు, దివ్యాంగులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. సందర్భంగా కాగిత మాట్లాడుతూ పింఛన్లు గత ప్రభుత్వంలో మొదటి తారీఖున సెలవు వస్తే రెండో తారీఖున లేదా మూడో తారీఖున పంపిణీ చేసేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి తారీఖున సెలవు వస్తే ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం పేద ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. పింఛన్ మీదే ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే నూతన సంవత్సరంలో ముందుగానే వారి వద్దకు పింఛన్లు అందించేందుకు రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం అని ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వంలో సంతోషంగా జీవిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సాదర బోయిన ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు, నాయకులు కూనసాని చిన్న, బస్వాని బంగారు రాజు, చేకూరి వెంకట్రావు, కూనసాని శ్రీనివాసరావు, తిరుమాని ఏసు, మాటూరి బసవేశ్వర రావు, నడకుదుటి ఆంజనేయులు, గరికిముక్కు సాల్మన్ రాజు, యాదమరెడ్డి కొండ, కూనసాని అశోక చక్రవర్తి, కూటమి నాయకులు కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడాది క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అంకెమ్ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) రూపొందించిన నూతన ఆంగ్ల ఏడాది 2025 క్యాలెండర్ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని టీడీపీ నాయకులు మంగళవారం ప్రత్యేకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీ పురోగమిస్తుం దని శాసనసభ్యులు కృష్ణప్రసాదు పేర్కొన్నారు. నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంతకి ఉరుసు మహోత్సవ ఆహ్వానం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు కి ఆహ్వానం అందించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని మంగళవారం కలిశారు. ఈ మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని, వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు తగు సూచనలు ఇస్తానని, మహోత్సవం విజయవంతం అవటానికి తన వంతు కృషి అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

## 2025 నూతన ఆంగ్ల ఏడాది కేలండర్ ఆవిష్కరణ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా నందగోపాల్ కృష్ణ (నందు) రూపొందించిన 2025 నూతన ఆంగ్ల ఏడాది కేలండర్ను మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఆవిష్కరించారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో నందుగారు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని మంగళవారం ప్రత్యేకంగా కలిశారు. నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే టీడీపీ లక్ష్యం



**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** ప్రతి సభ్యురాలికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో మెప్మా సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. డ్వాక్రా సంఘాల ఏర్పాటు.. మహిళా కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళలను శక్తివంతులుగా చేయడాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తున్నామని వివరించారు. క్రమబద్ధమైన సమావేశాలు, పొదుపు అంతర్గత అప్పులు, క్రమబద్ధమైన చెల్లింపులు, పుస్తక నిర్వహణతోపాటు సంఘాల బలోపేతంతో ఆర్థిక స్వావలంబనకు అవకాశం ఉంటుందన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొంది ంచడానికి మెప్మా బజార్లు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలను అందించడమే కాకుండా, రుణాలను పొందిన మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి, వాటిని మెప్మా అర్బన్ బజార్ ల ద్వారా అతి తక్కువ ధరలకే విక్రయించి, లాభాలను సాధించడం ద్వారా మహిళలు ఆర్థిక అక్షరాస్యతను సాధించవచ్చునన్నారు. దీనికి సహకరించే విధంగా అధికారులు కూడా వారి పాత్ర పోషించాలని సూచించారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లో మీ ఉత్పత్తులను విక్రయింపజేసిన విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## 2024సం. ఎక్సైజ్ కేసుల ద్వారా 2లక్షల పైగా జరిమానాలు

### ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస్సా బేగం



**కంచికచర్ల డిసెంబర్ 31 మేజర్ న్యూస్** 2024 సంవత్సరానికి ఎక్సైజ్ కేసుల ద్వారా ప్రభుత్వానికి 2 లక్షల 34,500 ప్రభుత్వానికి జరిమానా రూపంలో జమైందని ప్రొహిబిషన్,ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస్సా బేగం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా 2024 జనవరి1నుండి డిసెంబర్ 31 వరకు కేసుల వివరాలు తెలియజేశారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలను ముమ్మరం చేసిన ఫలితంగా విభిన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు. కంచికచర్ల , వీరులపాడు మండల పరిధిలోని సంబంధించిన గణాంకాల ప్రకారం, 2024 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ 229 కేసులు తెలంగాణ మద్యం సంబంధించి 42 కేసులు నమోదు చేసి, 245 మంది నిందితులను అరెస్టు చేసామన్నారు. నిందితుల నుండి 19 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని , 21 87 లీటర్ల మద్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. 168 ముద్దాయిలను తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేశామని, బైండోవర్ కేసులలో ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి30 వేల రూపాయలు జరిమానా వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేశామన్నారు.లోక్ అదాలత్ లో 45కేసులు పరిష్కారమయ్యాయని, ఆ కేసుల ద్వారా జరిమానా రూపంగా 2,34,500 ప్రభుత్వానికి చెల్లించామని స్పష్టం చేశారు. అందరికీ నూతన సంవత్సరం ఆగమన శుభవేళ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ శుభాకాంక్షలు తెలిపారు.



## యువ కెరటాలు విజయవంతం చేద్దాం...

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2025 జనవరి మూడు నాలుగు తేదీల్లో నిర్వహించే యువ కెరటాలు కార్యక్రమాన్ని మనమంతా సమిష్టిగా విజయవంతం చేద్దామని, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు . స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మచిలీపట్నం డివిజన్ ప్రధానోపాధ్యాయుల కళాశాలల ప్రిన్సిపాల్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసుకురావడానికి, వెలుగులోకి తేవడానికి, యువ కెరటాలు చక్కని వేదిక అని తెలిపారు. 2014 జనవరిలో,స్వామి వివేకానంద స్ఫూర్తితో యువ కెరటాలు కార్యక్రమం చిన్నదిగా ప్రారంభించినట్టు, అప్పట్లోనే ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగిన పదిమంది సిద్ధహస్తుల్ని, యువ కెరటాలు కార్యక్రమానికి పిలిచి యువతలో ఉత్తేజాన్ని రేకెత్తించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని రవీంద్ర అన్నారు. రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జనవరి 3,4 తేదీల్లో మచిలీపట్నంలో జరిగే యువకెరటాలు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. యువ కెరటాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## కొమ్మారెడ్డి స్కూల్లో ఘనంగా వైట్ డే వేడుకలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి కొమ్మారెడ్డి హైస్కూల్లో మంగళవారం వైట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు తెలుపు రంగు వస్త్రాలు ధరించి ప్రదర్శించారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి వినూత్న రీతిలో ఆహ్వానం పలికారు. కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కామారెడ్డి కిషోర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ మరియు డైరెక్టర్ కె.ఎస్.వి జి.శోభ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఓఆర్డీపై దాడిని ఖండిస్తూ ఉద్యోగుల నిరసన



**పామర్రు డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** పెనమలూరు మండల విస్తరణ అధికారి బి. శ్రీనివాసరావు పై జరిగిన దాడిని ఖండిస్తూ పమిడిముక్కల ఎండిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈవోఆర్డీపై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పెనమలూరు ఈవోఆర్డీ శ్రీనివాసరావుపై దౌర్జన్యానికి పాల్పడిన ముప్పాల భద్రినారాయణపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని చల్లపల్లి మండల పంచాయతీల కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రేడ్ −1టు గ్రేడ్ − 6 కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో చల్లపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం ఇంచార్జ్ ఎంపీడీవో రవిశంకర్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, లక్ష్మీపురం, పాగోలు పంచాయతీ కార్యదర్శులు పి.వి. మాధవేంద్రరావు, ఉమామహేశ్వరరావు, పిట్టు రాంబాబు, వీఆర్వో ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


2025
సురేష్ యూత్ RULERS
PAJJURU CHANDU
అంకెం ఇందిరా ప్రియదర్శిని
విజయవాడ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు
అంకెం సురేష్
తెలుగు రైతు అధ్యక్షులు మైలవరం నియోజకవర్గం


2025
పజ్జూరు రవికుమార్(వెంకయ్య) గారు
తెలుగుదేశం జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు
లంక రామకృష్ణ గారు
మండల పార్టీ ఉపాధ్యక్షులు


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నెల్లూరు శ్రీదేవి గారు
కందులపాడు సర్పంచ్ మరియు
నెల్లూరు లీల శ్రీనివాస్ గారు
మైలవరం నియోజవర్గ సీనియర్ నాయకులు


నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు తెలుపుతూ..
దేశం సుధాకర్ రెడ్డి గారు
జి.కొండూరు మండలం సున్నప్పాడు గ్రామ సర్పంచ్
మైలవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2025
కాజా సంధ్యారాణి కాజా బ్రహ్మయ్య
హవేలీ ముత్యాలంపాడు సర్పంచ్
మైలవరం నియోజవర్గ సీనియర్ నాయకులు


నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి)
2025
జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు, మైలవరం


2025
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
పచ్చిగోళ్ళ బాలకృష్ణ
తెలుగు యువత నాయకులు, మైలవరం నియోజకవర్గం


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2025
బోజడ్ల శిరీష
నీటి సంఘం అధ్యక్షులు, ఆత్కూరు.
బోజడ్ల పవన్
సీనియర్ టీడీపీ నాయకులు